నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

బాధితులకు అండగా భరోసా సేవలు

నవతెలంగాణ-జైపూర్

బాధిత మహిళలకు, బాలికలకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని ఆ సెంటర్ కో ఆర్డినేటర్ విజయ అన్నారు. గురువారం మండలంలోని టేకుమట్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. భరోసా సెంటర్ సభ్యులు సెంటర్ ద్వారా అందించే సేవలు వివరించారు. నస్పూర్ పాత పోలీస్‌స్టేషన్ భవనంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లైంగిక వేధింపులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా చట్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో భరోసా టీం సహాయ సభ్యులు పుష్పలత, ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.



అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

రాణాపూర్ గ్రామంలో ఏఎస్పీ రాజేష్ మీనన్ ఆధ్వర్యంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని పట్టుకున్నారు. గురువారం గ్రామంలో తనిఖీలు చేపట్టారు. ఆడె చందులాల్ కిరాణా షాపును తనిఖీ చేయగా సుమారు రూ.73,187 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చందులాల్‌ను అరెస్టు చేసి, మద్యం బాటిల్స్‌ను నిర్మల్‌రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాడిలో ఏఎస్పీ రాజేష్ మినన్, నిర్మల్ రూరల్ సిఐ కృష్ణ, ఏఎస్ఐ బాబురావు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పేదలకు సన్నబియ్యం..!

- ఉగాది కానుకగా ప్రారంభానికి సన్నాహాలు
- ఏప్రిల్ 1నుంచి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ
- ఉమ్మడి జిల్లాలో లక్షలాది కుటుంబాలకు లబ్ధి
- దొడ్డు బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట..?

ఇన్నాండ్లు పేదల కడుపు నింపిన దొడ్డు బియ్యం ఇక నుంచి కనుమరుగు కానుంది. ఇక నుంచి నిరుపేదల ఇండ్లలోనూ సన్నబియ్యం లభించనుంది. ప్రభుత్వం రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఈ బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండగా.. జిల్లాల్లో ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఆదిలాబాద్ జిల్లాలో సన్నరకం పంట లేకపోవడంతో పక్క జిల్లాల నుంచి తెప్పించి పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్షలాది రేషన్‌కార్డుదారులకు ప్రయోజనం చేకూరనుంది. మరోపక్క ఇన్నాండ్లు పంపిణీ చేసిన దొడ్డు బియ్యం అక్రమ రవాణాకు కూడా అడ్డుకట్ట పడనుందనే ప్రచారం జరుగుతోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెల్లరేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీనిచ్చింది. ఇందుకు తొలి నుంచి సన్నరకాలను ప్రోత్సహిస్తూ వస్తోంది. సన్నరకం వరి పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500బోనస్ అందించడంతో రైతులు వరి సాగు పట్ల ఆసక్తి చూపించారు. ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం కూడా పెరగడంతో రాష్ట్రంలో పంపిణీకి అవసరమయ్యే బియ్యం అందుబాటులోకి రావడంతో వచ్చే నెల నుంచి పంపిణీ చేయాలని భావిస్తోంది. ఇందుకు ఉగాది పండగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఇన్నాండ్లు దొడ్డుబియ్యంతో కడుపు నింపుకొన్న నిరుపేదలకు ప్రభుత్వ తాజా నిర్ణయం ఎంతగానో మేలు చేయనుంది. ఒక్కో లబ్ధిదారుడికి 6కిలోల చొప్పున పంపిణీ చేస్తుండటంతో నెలవారీ కోటాకు అవసరమయ్యే బియ్యం అందుబాటులోకి రానుంది. దొడ్డు బియ్యం తినలేని కొందరు దీనిని విక్రయించి వచ్చిన డబ్బులతో మరికొంత కలిపి బయటి మార్కెట్‌లో సన్నరకం బియ్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆయా కుటుంబాలపై ప్రతి నెలా ఆర్థిక భారం పడుతోంది. తాజా ప్రభుత్వ నిర్ణయంతో ఆర్థిక భారం నుంచి ఉపశమనం లభించనుంది.

బియ్యం కోటా సిద్ధం..!

ఆదిలాబాద్ జిల్లాలో భౌగోళికంగా వరి పంటకు అనుకూలంలేని భూములు ఉన్నాయి. ఎక్కువగా నల్లరేగడితో పాటు వరికి అనుకూలంగా లేని భూములు ఉండటం కారణంగా స్థానిక రైతులు ఈ పంటను పండించడం లేదు. కేవలం ఉట్నూర్ ప్రాంతంలో మాత్రమే కొంత మేర పండిస్తున్నారు. కానీ ఇది జిల్లా అవసరాలకు ఏ మాత్రం సరిపోదు. దీంతో నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల నుంచి తీసుకొస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,92,233 కార్డులు ఉండగా.. ఏప్రిల్‌లో 4077మెట్రిక్ టన్నుల కోటా బియ్యం అవసరం కానుంది. నిర్మల్ జిల్లాలో 2,08,426 కార్డులు ఉండగా 4057 మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1,40,096 కార్డులు ఉండగా సుమారు 3500మెట్రిక్ టన్నుల బియ్యం కోటా అవసరం కాగా మంచిర్యాల జిల్లాలో 2,19,392 కార్డులకు గాను 3500మెట్రిక్ టన్నులు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. కాగా.. మే నుంచి కొంత మేర నిల్వలు ఉండటంతో కోటా కూడా కొంత తగ్గనున్నట్లు తెలుస్తోంది. మరోపక్క ఇప్పటికే గత ప్రభుత్వ హయాం నుంచి ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, అంగన్‌వాడీలు, గురుకులాలకు సన్నబియ్యంతో భోజనం పెడుతుండగా.. తాజాగా నిరుపేదలకు సైతం సన్నబియ్యం అందజేస్తుండటంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

దొడ్డు బియ్యం రవాణాకు అడ్డుకట్ట..?

ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెల్లరేషన్‌కార్డు దారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేసింది. ఒక్కో లబ్ధిదారుడికి 6కిలోల చొప్పున పంపిణీ చేయగా.. ఒక్కో కుటుంబం 20 నుంచి 30కిలోల వరకు బియ్యం తీసుకునేది. అనేక నిరుపేద కుటుంబాలు ఈ బియ్యం తిటుండగా.. మరికొన్ని కుటుంబాలు వీటిని తినలేక అక్కడే రేషన్ దుకాణాలు, దళారులకు విక్రయిస్తున్నాయి. ఇలా తక్కువ ధరకు సేకరించిన బియ్యాన్ని దళారులు పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ దందా అనేక ఏండ్లుగా సాగుతున్నా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం లేదు. తాజాగా దొడ్డు బియ్యం పంపిణీ ఆగిపోతుండటం.. సన్నబియ్యం అందుబాటులోకి రావడంతో రేషన్ కార్డులు కలిగిన వారందరూ ఈ బియ్యాన్ని వినియోగించే అవకాశం ఉంటుంది. పంట బియ్యం కావడంతో ఇష్టంగా తినేందుకు ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫలితంగా దొడ్డు బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడనుందని తెలుస్తోంది. మరోపక్క ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో ఉన్న నిల్వలను అలాగే ఉంచాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు తిరిగి స్వాధీనం చేసుకోకూడదని అధికార యంత్రాంగం నిర్ణయించింది.

పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి : వాజిద్‌అలీ, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి, ఆదిలాబాద్

ప్రభుత్వం ఈ నెల 30న సన్నబియ్యం ప్రక్రియను పంపిణీ ప్రారంభించనుంది. జిల్లాలో మాత్రం ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా ఈ బియ్యం పంపిణీకి శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే జిల్లాకు అవసరమైన బియ్యం కోటాను తెప్పిస్తున్నాం. సన్నరకం బియ్యం పంపిణీతో అనేక మంది పేదలకు ప్రయోజనం చేకూరనుంది.

నకిలీ విత్తనాలపై నిఘా ఉంచాలి



జన్నారం : మండలంలో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా నిఘా ఉంచాలని మండల వ్యవసాయాధికారి సంగీత అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలను అమ్మరాదన్నారు. అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీలర్స్ తప్పనిసరిగా రైతులకు రశీదు ఇవ్వాలన్నారు. గ్లైఫోసెట్ గడ్డి మందు బయట జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా చెక్‌పోస్ట్‌ల వద్ద నిఘా ఏర్పాటు చేశామన్నారు. తహశీల్దార్ రాజమనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు గ్లైఫోసెట్ గడ్డి మందు వాడడంతో భూసారం తగ్గిపోవడమే క్యాన్సర్ జబ్బులకు లోనవుతారన్నారు. నకిలీ పత్తి విత్తనాలు, నిషేధిత గడ్డి మందు అమ్మినా, కొనుగోలు చేసిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యంగా కౌలు రైతులు ఇటువంటి నకిలీలను కొనుగోలు చేస్తున్నారని, వారిపై నిఘా ఉంచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, గంగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు త్రిసంధ్య, అక్రముల్లా, దివ్య, లవన్, క్రిష్ణ, ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్స్ పాల్గొన్నారు.

మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



నస్పూర్: కార్మిక చట్టాలను ఏప్రిల్ 1 నుండి అమలును నిరసిస్తూ మే 20న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్‌లో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా ఏప్రిల్ 1 నుండి అమలును నిరసిస్తూ, వెంటనే ఆపాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వంలో మే 20న దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో కార్మిక వర్గానికి హక్కులు లేకుండా కార్పొరేట్ అనుకూల శక్తులకు బిజెపి ప్రభుత్వం వత్తాసు పలకడానికే కార్మిక చట్ట సవరణ అని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పానుగంటి సత్యనారాయణ, తిప్పని సత్తయ్య, పోరాండ్ల సంపత్, నరేష్, రాజన్న, మామిడి చంద్రయ్య పాల్గొన్నారు.

కైలాష్‌నాయక్ సేవలు మరువలేనివి



నార్నూర్ : భీంపూర్ గ్రామానికి కైలాష్‌నాయక్ చేసిన సేవలు మరువలేనివని మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, పౌరాదేవి బంజారా ధర్మ గురు శేఖర్ మహారాజ్ అన్నారు. గురువారం మండలంలోని భీంపూర్ గ్రామంలో రాథోడ్ కైలాష్‌నాయక్ పెద్ద కర్మ(తెరివి) కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాథోడ్ కైలాష్ నాయక్ కుమారుడు రాథోడ్ రాజుకు బంజారా సంప్రదాయంగా దేవి భక్త శేఖర్ మహారాజ్ గ్రామ నాయక్‌గా ప్రకటించారు. కార్యక్రమంలో బంజారా నాయకులు జాదవ్ రెడ్డినాయక్, రాథోడ్ భీంరావ్, మాజీ సర్పంచులు గజానంద్ నాయక్, రాథోడ్ విష్ణు, వివిధ గ్రామాల నాయక్‌లు, కారోబార్లు పాల్గొన్నారు.

ఆస్పత్రి ప్రారంభం



ఇంద్రవెల్లి : మండల కేంద్రంలో రిటైర్డ్ డిఎంహెచ్‌ఓ వసంతరావు నెలకొల్పిన ఆస్పత్రిని గురువారం సీనియర్ వైద్యులు డా.ధనరాజ్ అగర్వాల్, పీఏసీఎస్ చైర్మెన్ .మారుతి డోంగ్రే ప్రారంభించారు. ఈ సందర్భంగా వసంత్‌రావ్ మాట్లాడుతూ ఏజెన్సీ వాసులకు అతి తక్కువ ఫీజుతో సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆస్పత్రిని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి, రాథోడ్ సంజయ్ నాయక్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థికసాయం



నార్నూర్ : గాదిగూడ మండలం దాబా(కే) గ్రామానికి చెందిన అనాథ పిల్లలు దేవ్‌రావు, రాజేశ్వరికి గురువారం హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు దుర్వ సంతోష్ ఆర్థిక సాయం అందజేశారు. తల్లిదండ్రులు చనిపోవడంతో అభాగ్యులుగా మారారని తెలుసుకున్న సంతోష్ ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఉపన్యాసం



ఆదిలాబాద్‌టౌన్ : పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం గురువారం నిర్వహించారు. దీనికి కళాశాల ప్రిన్సిపల్ డా.శివకృష్ణ అధ్యక్షత వహించగా టిటిడబ్ల్యూఆర్డిసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సంధ్యారాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శిరీష, లక్ష్మీప్రసన్న, శ్రీలత, ప్రీతం పాల్గొన్నారు.

ఎస్టీపీపీ 3వ యూనిట్ నిర్మాణానికి అన్ని సిద్ధం

- సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు
- సింగరేణి డైరెక్టర్లతో బీహెచ్‌ఈఎల్ ప్రతినిధులు తొలి సమావేశం



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ప్రతిపాదిత మూడవ యూనిట్ నిర్మాణానికి సంబంధించి మౌలిక వసతులన్నీ అందుబాటులో ఉన్నాయని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు అన్నారు. ఎస్టీపీపీలోని పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాలులో గురువారం సింగరేణి బిహెచ్ఎల్ తొలిసారి సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వి.సూర్యనారాయణ, ఎస్టిపిపి ఈడి కె.శ్రీనివాసులు, బిహెచ్ఎల్ వినోద్ జాకబ్ సామ్ ఈడి(పిఎస్ఎస్ఆర్) హాజరయ్యారు. ఫిబ్రవరి నెలలో 800 మెగావాట్ల సామర్థ్యం గల మూడో యూనిట్ నిర్మాణానికి సంబంధించి సింగరేణితో బిహెచ్ఈయల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో సమావేశమైన సింగరేణి, బిహెచ్ఇఎల్ ప్రతినిధులు ప్రణాళికలు, టెక్నికల్ రివ్యూస్, కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన షెడ్యూల్, క్వాలిటీ, ఆడిట్, బిల్లింగ్ విధి విధానాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ మూడో యూనిట్ ప్రతిపాదిత స్థలం అన్ని విధాలుగా అందుబాటులో ఉందని, ఒప్పందం ప్రకారం సింగరేణి తరపున అన్ని రకాలుగా బిహెచ్‌ఈయల్ కంపెనీకి సహకరిస్తామని తెలిపారు. డైరెక్టర్(ఆపరేషన్స్) సూర్యనారాయణ మాట్లాడుతూ మూడో యూనిట్‌కు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, అనుకున్న విధంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరారు. ఎస్టిపిపి ఈడి శ్రీనివాసులు మాట్లాడుతూ మూడో యూనిట్ భూమి పరీక్షలు, సైట్ మోబిలైజేసన్ పనులను ఏప్రిల్ మొదటి వారంలో చేయాలని బిహెచ్‌ఈయల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)(పా) కె.వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్‌డిఎం. సుభాని, జీఎం(మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్) ఎం.సుబ్బారావు, జీఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జీఎం (ఫైనాన్స్) ఎం.సుబ్బారావు, వర్చువల్ విధానంలో హాజరవగా, (పవర్ ప్రాజెక్ట్స్) విశ్వనాధరాజు, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం(ఈఅండ్ఎం) మదన్మోహన్, డీజీఎం(సివిల్) అజాజుల్లఖాన్, డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారాం, 800 మెగావాట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎంవి.వేణుగోపాల్‌రావు, బిహెచ్ఎల్ తరపున ఏజీఎం ఆశ, ఏజీఎం శివచరణ్ వర్మ, ఏజీఎం మధుకిరణ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కెరమెరి మండలం ఈసాపూర్ గ్రామంలో మైనర్‌కు వివాహం జరుగుతున్నట్లు అందిన సమాచారంతో బాలరక్ష భవన్ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం మైనర్లకు వివాహం చేయడం ద్వారా ఎదురయ్యే సమస్యల గురించి కుటుంబ సభ్యులకు, గ్రామ పెద్దలకు వివరించారు. బాలికను తాత్కాలిక వసతి, కౌన్సెలింగ్ నిమిత్తం జిల్లాకేంద్రంలోని సఖి కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా డిసిపిఓ మహేష్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని, లేనిపక్షంలో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కులపెద్దలు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సిఎ మమత, సుమలత, బాలరక్ష భవన్ సిబ్బంది బాల ప్రవీణ్ కుమార్, డోంగ్రి ప్రవీణ్ కుమార్, ఝాన్సీరాణి, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నాం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వివిధ రకాల అభివృద్ధి పనులపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అభివృద్ధి పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు కేటాయించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ముందస్తుగా గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ చేసేందుకు, సదరం క్యాంపుల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం కొరకు భవనాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏకరూప దుస్తులు కుట్టే పని అప్పగించి వచ్చే జూన్ 12 పాఠశాలల ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆర్డివో లోకేశ్వర్‌రావు, డిఆర్డివో దత్తారావు, ఏపీడీ రామకృష్ణ, గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్

నవతెలంగాణ-కడెం

మండలంలోని కొండుకూర్ ఎస్‌కె ఫంక్షన్ హాల్లో గురువారం కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఇన్‌చార్జి తిప్పారపు బాపన్న మండల కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి మతపరమైన రాజకీయాలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్, మహాత్మా గాంధీ ఆశయాలను కాపాడుతూ ముందుకు సాగుతోందన్నారు. ప్రతి భారతీయ పౌరుడిపై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉండి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు అనుభవిస్తున్న ఉద్యోగాలు, పదవులు రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని తెలిపారు. అనంతరం ఇటీవల ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పడిగెల భూషణ్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రాం ఇన్‌చార్జి బాపన్నను మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముడికే మల్లేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి తక్కల సత్యనారాయణ, నచ్చన్‌ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, లింగాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల బాలవ్వ లచ్చన్న, కడెం మాజీ సర్పంచ్ అనూష లక్ష్మణ్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, రాజనర్సయ్య, మల్లయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ఎన్‌హెచ్‌ఆర్ఎస్ జిల్లా కన్వీనర్‌గా కోవ ఇందిర



నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని మోడీ గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ కోవ ఇందిరను ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిటీలో తన వంతు సేవ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన నేపథ్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోవ ఇందిరా మాట్లాడుతూ తనపై నమ్మకంతో కన్వీనర్ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నిస్వార్థంగా సేవలందిస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామానికి చెందిన చంద్రకాంత్ గత కొద్ది రోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో గురువారం సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ వెళ్లి వైద్యం చేసుకున్నప్పటికీ కోలుకోవడానికి మరింత సమయం పట్టడంతో పాటు ఇతరత్రా ఖర్చులు ఉండటంతో తన వంతుగా సాయం అందజేసినట్టు తెలిపారు. ఆయన వెంట నవీన్‌గౌడ్, మల్లేష్, మల్లారెడ్డి, గాండ్ల రాజు, రమేష్, శేఖర్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని కుచులాపూర్ గ్రామంలో ఉపాది హామీ నిధులు రూ.5లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క చొరవతో బోథ్ మండలాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్‌లు గొర్ల రాజు యాదవ్, అబ్రార్, నాయకులు అబుద్, అరుణ్ రెడ్డి, పోతారెడ్డి, గంగారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-పెంబి

నకిలీ విత్తన వ్యాపారులు చేసే మోసాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పెంబి వ్యవసాయ అధికారి నవీన్ నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మ్యాక్స్ సొసైటీలో నకిలీ విత్తన వ్యాపారులు చేసే మోసాల పట్ల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలో పత్తి పంట అధికంగా సాగవుతుండటంతో పత్తి రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిషేధిత పత్తి విత్తనాలైన రౌండప్ బీటీ, హెచ్‌టీ కాటన్‌లను ఎవరైనా వ్యాపారులు లూజుగా తీసుకువచ్చి రైతులకు ఎలాంటి రసీదులు ఇవ్వకుండా గ్రామాలలో అమ్ముతున్నట్లయితే వారి సమాచారాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు గాని స్థానిక పోలీసు అధికారులకు గాని తెలిపినట్లయితే వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. లైసెన్సు కలిగిన విత్తన వ్యాపారుల దగ్గర మాత్రమే నాణ్యమైన విత్తనాలు లభిస్తాయని, లూజుగా గ్రామస్థాయిలో అమ్మే విత్తనాలు నాసిరకంగా ఉంటాయన్నారు. వీటి విక్రయానికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రజలు అధికారులతో సహకరించాలని ఈ సందర్భంగా ఏఓ కోరారు. కార్యక్రమంలో ఏఈఓ రాజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువతకు సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జైనథ్ మండలం పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన సవిత రమేష్ దంపతులు కుమార్తె గౌరీ దివ్య మహిళా శిశుసంక్షేమ శాఖలో ఈఓగా ఉద్యోగ సాధించింది. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి గురువారం పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాంసి మండలం బండల్‌నాగాపూర్ గ్రామానికి చెందిన ముస్కు నంద వినోద్‌రెడ్డి దంపతుల కుమారుడు సిద్దార్థ్ రెడ్డి కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖలో ఉద్యోగం సాధించారు. వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుంజిరామ్, నర్సింగ్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నేటి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉట్నూర్ సీఐ.మొగిలి అన్నారు. గురువారం ఆయన మండలంలోని అందుతండ గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాల, ట్రాఫిక్ నియమాలతో పాటు గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి రైతు భూమిలో సాగుచేసిన ఎవరైనా అమ్మిన చట్టరీత్య నేరమన్నారు. మాదక ద్రవ్యాల ఆచూకీ తెలిసినచో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దుబ్బాక సునీల్, గ్రామస్తులు ఉన్నారు.

కార్మికులకు అన్యాయం చేసే కుట్రలో కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కార్మికులు పోరాడి సాధించిన 42 చట్టాలను మూడు కోడ్‌లుగా చేసి ఏప్రిల్-1 నుంచి అమలు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దీని వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలపై చర్చించారు. కేంద్రం కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న తమను కేంద్ర ప్రభుత్వం, బీజేపీ అర్బన్ నక్సల్స్‌గా అభివర్ణించడం తప్పని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ సంఘాలు చేస్తున్న హింసాత్మక కాండను ఎం అనాలని ప్రశ్నించారు. కార్మికుల హక్కులను కాలరాస్తు కోడ్‌లను తీసుకువస్తు కేంద్రం అన్యాయం చేస్తుందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా కోడ్‌లను తీసుకువచ్చేందుకు చేస్తున్న కుట్రలను ఉపసంహరించుకోవాలన్నారు. లేని పక్షంలో స్వాతంత్ర్య పోరాటల తరహాలో కార్మిక పోరాటలు చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం ఇవ్వడం లేదని, సంక్షేమ చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేస్తున్న కేంద్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్, కార్మికులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలో ఇంటర్, డిగ్రీ, సాదారణ వృత్తి నైపుణ్య కోర్స్‌లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తులను ఫ్రెష్, రెన్యూవల్‌ను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.ఈపాస్ వెబ్ సైట్ ద్వారా మే-31లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ అధికారి వి.రాజేశ్వర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ముజ్గి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



పీహెచ్‌సీ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-నిర్మల్

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులలో మెరుగైన వైద్య సేవలు చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ రూరల్ మండలం ముజ్గి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు, ఇన్ పేషెంట్ వార్డు, ఆయుష్ క్లినిక్, డ్రగ్స్ స్టోర్‌రూంలను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు లభిస్తున్న సదుపాయాలపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని, ఆస్పత్రుల్లో సరిపడ బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అందిస్తున్న వైద్యచికిత్సలు, మందులను రోజువారీగా రిజిస్టర్‌లలో నమోదు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆస్పత్రిలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ ఆస్పత్రిలోని సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డా.రాజేందర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, రవీందర్, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీఓ గజానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల గౌరవ భావంతో ఉండాలి



విద్యార్థులకు పెన్సిల్స్ అందజేస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల గౌరవ భావంతో ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి రాధిక అన్నారు. గురువారం సోన్ మండలంలోని భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విభిన్న ప్రతిభావంతులని, వీరు దైవంతో సమానమని, వీరికి ప్రత్యేక శ్రద్ధ, సహకారం అవసరమని అన్నారు. అలాగే ఇటువంటి విభిన్న ప్రతిభావంతులకు భవిత కేంద్రంలో సేవలు అందించడం గొప్ప విషయమని, వీరి సేవలు అభినందనీయమని, ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. వారు వేసిన చిత్రాలు పరిశీలించారు. స్వయంగా చిత్రం వేసి, దానికి వారి చేత రంగులు వేయించారు. వారి గురించి, వారికి అందిస్తున్న సేవల గురించి పూర్తి వివరాలు అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారికి నోట్ బుక్స్, పెన్సిల్‌లను చిరుకానుకగా అందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రత్యేక చట్టాలు కూడా రూపొందించడం జరిగిందని, వీరి పట్ల అందరూ గౌరవ భావం కలిగి ఉండాలని, వారికి పూర్తి సహకారం, తోడ్పాటును అందించాలని తెలిపారు. వారి పట్ల జరిగే వివక్ష, విపరీత ధోరణులు, సంఘటనలపై చట్టంలో సూచించిన విధంగా తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరిగుతుందని హెచ్చరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి విభిన్న ప్రతిభావంతుల పట్ల, మంచి అభిప్రాయం కలిగి, వారికి సహకారం అందించి, వారి ప్రగతికి తోడ్పాటును అందించాలన్నారు. వీరి గురించి, వీరి మానసిక స్థితి గురించి, వీరికి గల సమస్యలు, సౌకర్యాలు, అందించే సేవలు గూర్చి, వారికి గల చట్టాలు, వారికి ఉన్నటువంటి సదుపాయాల గురించి వారి తల్లిదండ్రులకు, వారి కుటుంబ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్.ప్రవీణ్ కుమార్, ఎంఈఓ తొడిశెట్టి పరమేశ్వర్, రిసోర్స్ ఉపాధ్యాయులు సంధ్యారాణి, ప్రత్యేక ఉపాధ్యాయుడు రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధికి కృషి చేద్దాం

- పీఏసీఎస్ చైర్మెన్ ముడుపు దామోదర్‌రెడ్డి



సమావేశంలో ప్రగతి నివేదికను చదువుతున్న సీఈఓ శ్రీనివాస్

నవతెలంగాణ-తలమడుగు

పీఏసీఎస్ అభివృద్ధికి కృషి చేద్దామని చైర్మెన్ ముడుపు దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను సుంకిడి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ మాట్లాడారు. మండల రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సంఘ అభివృద్ధికి కృషి చేసేందుకు అందరం కూడా ముందుకు రావాలని కోరారు. ప్రాథమిక వ్యవసాయ సంఘాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు రైతులు, సిబ్బంది ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు. నష్టాలు కాకుండా లాభాల బాటలో తీసుకువచ్చేందుకు అందరం కూడా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ మహాజన సభలో సొసైటీ ఉపాధ్యక్షులు నల్ల పద్మాకర్‌రెడ్డి, సీఈఓ మోతే శ్రీనివాస్, డైరెక్టర్లు గంగారాం, లింగారెడ్డి, ఆశమ్మ, మణిరాం, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, ఆశమ్మ జాదవ్ మణిరామ్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నష్టాల్లో సుంకిడి సొసైటీ సూపర్ మార్కెట్...

సుంకిడి గ్రామంలోని సొసైటీ మార్కెట్ ద్వారా లాభాలు వస్తాయని ఆశతో మార్కెట్‌ను ప్రారంభించారు. కానీ ఆశించినంత లాభాలు రాకపోవడంతో సూపర్ మార్కెట్‌ను నడిపిద్దామా లేదా మూసి వేయడమా, ఇతరులకు కిరాయి ఇవ్వడమా అనే కోణంలో సొసైటీ సిబ్బంది అయోమయంలో ఉన్నారు. ఈ విషయం మహాజన సభలో చర్చకు రాగా కొంతమంది డైరెక్టర్లు నష్టాల్లో కొనసాగుతున్నప్పుడు మూసి వేయడమే మంచిదని లేదా ఇతరులకు అద్దెకు ఇచ్చి సొసైటీకి లాభం వచ్చే దిశగా కొంతమంది డైరెక్టర్‌లు ఆలోచించాలని చర్చించుకున్నారు. ఆ సంఘ సొసైటీ డైరెక్టర్లే అప్పులు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ డబ్బులను రాబట్టేందుకు సొసైటీ సిబ్బంది డైరెక్టర్లు మరోసారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించనున్నట్టు తెలిసింది.

వైకల్య గుర్తింపు ప్రక్రియకు చర్యలు

- కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల పంపిణీ కోసం అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కార్యదర్శి లోకేష్ కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో యూడీఐడీ కార్డులు, ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటు, ప్రమాద బీమా మంజూరు, ఏకరూప దుస్తుల తయారీ, ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులను జారీ చేసేందుకై అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. యూడీఐడీ కార్డులను పొందేందుకై దివ్యాంగులకు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకై, ఎస్‌హెచ్‌జీ సభ్యులచే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, మహిళా శక్తి బజార్‌లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మహిళా శక్తి బజార్లలో ఆయా జిల్లాలలో స్థానికంగా తయారయ్యే లభ్యమయ్యే వస్తువులను, మహిళా సంఘాలచే తయారు చేయబడిన వస్తువులను ఒక చోటికి చేర్చి విక్రయించాలన్నారు.

ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన బీమా డబ్బులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ యూడీఐడీ కార్డుల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకున్న దివ్యాంగులకు సమాచారం అందించి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో యూడీఐడీ కార్డుల నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. యూడీఐడీ కార్డుల ప్రక్రియపై సందేహాలను తొలగించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసేందుకై అనువైన స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఇందిరా మహిళా బజార్ ఏర్పాటుకు సంబంధించి స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఇందిరా మహిళా బజార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం నుంచి ఐకేపీకి అదనపు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో పాటు సిబ్బందికి శిక్షణను అందించనున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇన్‌చార్జ్ డీఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, డీఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అల్లూరి మల్లారెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి గురువారం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షుడిగా అల్లూరి మల్లారెడ్డి తన సమీప ప్రత్యర్థి పై 17 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా షేర్ నరేందర్, తన సమీప ప్రత్యర్థిపై 7ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా అంపోలి నర్సారెడ్డి, కోశాధికారిగా సీహెచ్ అర్చన, సంయుక్త కార్యదర్శిగా ఎ.ముత్తన్న, లైబ్రరీ సెక్రటరీగా ఆర్.రత్నం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా పి.వంశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు నూనె గంగాధర్, ఊస మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలుపుతూ మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

జోగు రామన్న కుటుంబాన్ని కలిసిన కవిత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న కుటుంబాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని జోగు రామన్న నివాసానికి చేరుకున్న కవితకు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఒత్తిడి పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ జోగు ప్రేమేందర్, యువ నాయకులు జోగు మహేందర్, రంగినేని శ్రీనివాస్, గోపి ఉన్నారు.

ఘనంగా హీరో రాంచరణ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

శ్రీ అంజనీపుత్ర సేవా సమితి, మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కళావతి బ్లడ్ బ్యాంక్‌లో అభిమానులు రక్తదానం చేసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిమ్స్‌లోని శ్రీ సత్యసాయి ట్రస్ట్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు శ్రీరాం అనిల్ మాట్లాడుతూ రాంచరణ్ ఇలాంటి జన్మదినోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని అలాగే ఇంకా విజయవంతమైన చిత్రాలు తీసి అభిమానులని, ప్రేక్షకులని మెప్పించి ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్యాన్స్ పర్వతనేని శ్రీనివాస్, వినయ్, వివేక్, ధీరజ్, తేజ, రమాకాంత్, స్వామి, చందు పాల్గొన్నారు.

9వ రోజు సీసీఐ దీక్షలో 24వ వార్డు నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ కోసం సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు గురువారం నాటికి 9వ రోజుకు చేరుకోగా పట్టణ 24వ వార్డు నాయకులు దీక్షలో కూర్చున్నారు. వారికి సాధన కమిటీ కోకన్వీనర్లు లోకారి పోశెట్టి, బండి దత్తాత్రి, వెంకట నారాయణ, బొల్లు ఈశ్వర్‌దాస్ పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. సీసీఐని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇందులో మాజీ కౌన్సిలర్ అశోక్ స్వామి, 24వ వార్డు బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు అశోక్, వార్డు బీసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, వార్డు యూత్ అధ్యక్షులు శివ ప్రసాద్, ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మర్సకోల బాపూరావు, భూమన్న పాల్గొన్నారు.

శిక్షణ, ఉపాధి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలోని ఎస్సీ, మైనారిటీ యువకులకు స్పార్క్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ డీడీయూ-జీకేవై టెలి హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ కోర్సు వ్యవధి 5నెలలు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సు వ్యవధి 7నెలలు, హైదరాబాద్‌లో ఉచిత భోజన వసతితో పాటు, శిక్షణ అనంతరం ఉపాధి కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించబడునని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలకు ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఈనెల 29న నిర్మల్ కొయ్యబొమ్మల ప్రక్కన గల నిర్మల్ మండల సమాఖ్య కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు.

ఎంపీడీఓ కార్యాలయానికి తాళం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి మాజీ సర్పంచులు నిరసన తెలిపారు. తాము చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో మాజీ సర్పంచులు గురువారం ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు నేటికీ మంజూరు కాకపోవడంతో తాము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బిల్లులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని పలు పంచాయతీల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచులు అరెస్ట్

నవతెలంగాణ-బెజ్జూర్



హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా మాజీ సర్పంచులను అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం తెలిపారు. మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్ర అసెంబ్లీ, గన్ పార్క్ వద్ద ధర్నా చేసేందుకు వెళ్తున్నారని సమాచారం మేరకు ముందస్తుగా మండలానికి చెందిన పెద్ద సిద్దాపూర్ మాజీ సర్పంచ్ పోరిశెట్టి రవి కుమార్, అంబగట్టు మాజీ సర్పంచ్ తలండి తిరుపతి, సుస్మీర్ మాజీ సర్పంచ్ శంకర్లను అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఉపాధి హామీ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ గ్రామీణ హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు ఈ నెల 30లోగా పూర్తి చేసి ఎంబీ రికార్డులు సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్‌లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపుకు 4 రోజులు మిగిలి ఉన్నందున జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మంజూరైన సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు ఈ నెల 30లోగా పూర్తిచేసి ఎం. బి. రికార్డులు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యత పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి :

వ్యకాస జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఉమ్మడి గ్రామాలుగా ఉండి నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, కూలీలందరికి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం.జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కాగజ్‌నగర్ మండలం దుర్గనగర్ గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గ్రామపంచాయతీలు గతంలో ఉన్న గ్రామాలు నూతనంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించడం లేదన్నారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని, ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి కూలీలందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో నీడకు టెంట్, మంచినీటిని ఏర్పాటు చేయాలన్నారు.

పాదయాత్ర కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర విజయవంతంపై మండల సన్నాహక సమావేశం ఏర్పాటుచేశారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమ విధానం వివరించి కరపత్రాలను విడుదల చేసి దశ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ గురునులే నారాయణ, ఆసిఫాబాద్ మండల ప్రెసిడెంట్ మసాదే చరణ్, మండల ఉపాధ్యక్షులు పోర్ల శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు, గణేష్, టౌన్ ప్రెసిడెంట్, అనిల్, మాజీ ఎంపీటీసీ మారుతీ, మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, దీపక్ ముండే దుర్గం జీవన్, గురునులే ఆనందరావు, బొట్టుపల్లి జైరాం, మందోకర్ దాదాజీ, మోర్లే తిరుపతి, పాత్రు, రమేష్, సదశివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

ప్రయివేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలో పుట్టగొడుగుల ప్రయివేట్ ఆస్పత్రులు పుట్టుకొస్తున్నాయని, విచ్చలవిడిగా రోగుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ నాయకులు కోరారు. గురువారం సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లాను కలిసి వినతిపత్రం అందించారు. ఓ ఆస్పత్రిలో సర్జరీ చేస్తుండగా యువకుడు మృతి చెందాడని, గతంలోస్త్రీలు మరణించారని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రిలో మరణాలు జరుగుతున్న జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదని, ఆ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడం లేదని, దాంతో ఈ ప్రయివేట్ ఆస్పత్రులు అధిక దోపిడికి పాల్పడుతున్నాయని, స్కానింగ్ సెంటర్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ హాస్పటల్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడం టికానంద్, గొడిసెల కార్తీక్ ఉన్నారు.



వందశాతం ఇంటి పన్ను వసూలే లక్ష్యం

- 30 జీపీల్లో శతశాతం పూర్తి
- గడువులోగా పూర్తికి ప్రత్యేక దృష్టి



పన్ను రశీదు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది

నవతెలంగాణ-కెరమెరి

పల్లెలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులే కీలకం. వారు చెల్లించే పన్నులతో గ్రామాల సమగ్ర అభివృద్ధి చెందుతాయి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న 14, 15 ఎస్ఎఫ్‌సీ నిధులతో పాటు గ్రామాల్లోని ఇంటి వాణిజ్య సముదాయాలు చెల్లించే పనులు కీలకంగా మారుతాయి. ప్రజలకు వసతులు కల్పించాలంటే ఇందుకు అవసరమైన నిధులను గ్రామాల్లో ఏటా ఇంటి పన్నులు వసూలు చేయడం తప్పనిసరిగా భావిస్తున్నారు. ఇంటి పన్ను 100శాతం వసూలు చేయాలని పంచాయతీ సిబ్బంది నిర్ణయించారు. ఇప్పటికే కెరమెరి మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సిబ్బంది ఇంటింటికెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. కెరమెరి మిగతా జీపీల్లో 100శాతం ఇంటి పన్ను వసూలైంది.

31 జీపీల్లో ముమ్మరంగా వసూళ్లు

మండలంలో 31 పంచాయతీలున్నాయి. గత ఆర్థిక సంవత్సరం 100శాతం పన్నులు వసూలు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీ ముగియను ఉండడంతో గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలుపై పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇప్పటికే మండలంలో ఒరాల్‌గా 98 శాతం వసూలు చేశారు. 100శాతం ఇంటి పన్ను వసూలు అయిన గ్రామపంచాయతీలు గోండుగూడ, నిషాని, కెలిబి, మెట్టపిప్రి, రింగన్ ఘాట్, సాకడ, అగర్‌వాడ, బాబేఝరి, బోరిలాల్ గూడ, దేవాపూర్, ముఖద్దం గూడ, పరందోలి, మోడీ, పార్ధ, కేస్లాగూడ, సాంగ్వి, ఖైరి, కొఠారి, అనార్‌పల్లి, సూర్దాపూర్, గోయాగం, తుమ్మగూడ, దనోరా, జోడేఘాట్, కరంజి వాడ, అంతర్‌పూర్, సావర్ ఖేడ, బోలపాటార్, ఇందాపూర్, ఝరి గ్రామపంచాయతీల్లో 100శాతం ఇంటి పన్ను వసూలు కాగా అంతాపూర్ 95శాతం, 73శాతం ఇంటి పన్ను వసూలైనట్టు అధికారులు తెలిపారు. కెరమెరి గ్రామపంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రోజు నాటికి రూ.9,50,670 పన్ను వసూలుకు గాను రూ.9,70, 863 వసూలు చేశారు.

మిగిలింది నాలుగు రోజులే

పన్నుల వసూలు లక్ష్యం చేరడానికి మరో నాలుగు రోజులే మిగిలి ఉన్నాయి. దీంతో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ అంజాద్ పాషా ప్రత్యేక దృష్టి సారించి కెరమెరి జీపీలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి గణేష్‌తో పాటు తరుణ్(సుర్ధాపూర్) శ్వేత (ఖైరి), వాజీద్ (సావర్‌ఖేడ), హరీష్(కేస్లాగూడ) పంచాయతీ కార్యదర్శులను పన్ను వసూలుకు తాత్కాలికంగా నియమించారు. రెండు రోజులుగా మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో ఇంటి పన్ను వసూలు కోసం కృషి చేస్తున్నారు. ఈనెల 31వరకు వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు.

ప్రజలు సహకరించాలి

అంజాద్‌పాషా, ఎంపీడీఓ



గ్రామాల్లో పేరుకుపోయిన ఇంటి పన్ను వసూలుకు ప్రజలు సహకరించాలి. ఇప్పటికే 29 గ్రామ పంచాయతీల్లో వంద శాతం పన్ను వసూలైంది. ఈనెల 31 వరకు స్పెషల్ డ్రైవ్‌తో మిగతా రెండు గ్రామపంచాయతీలో మిగిలిన బకాయిలను పూర్తి చేస్తాం. ప్రజలు చెల్లించే డబ్బులతోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. ప్రజలు పన్నులు చెల్లించి అధికారులకు సహకరించాలి.

ఇంటి పన్ను చెల్లిస్తేనే గ్రామాలాభివృద్ధి

గణేష్, పంచాయతీ కార్యదర్శి



గ్రామాల్లో ఇంటి పన్ను వసూలుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. రోజువారీగా వసూలు చేసిన పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. 100శాతం వసూలు లక్ష్యంగా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నాం. పన్ను సక్రమంగా వసూలైనప్పుడే గ్రామాలాభివృద్ధికి దోహదపడుతుంది.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి



సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డీఏ, పీఆర్సీలు ఇవ్వలేమని చెప్పడం సరైన విధానం కాదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ పితామహుడు అప్పారి వెంకటస్వామికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డీఏను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని సీఎం ప్రకటించడానికి ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని స్పష్టం చేశారు. అన్ని యాజమాన్యాల గురుకుల, కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, గెస్ట్, పార్ట్ టైం ఉపాధ్యాయులందరికీ కనీస వేతన విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఊషన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సగం మంది ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఈ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ప్రజల్లోనూ భాగంగా ఉన్నారన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని, ఐదు నెలల క్రితం ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో జరిపిన సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కారం చేస్తామని, ఇలోగా ఆర్థిక భారం లేని సమస్యలను శాఖలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఏ శాఖ ప్రతినిధులతోనూ మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదన్నారు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోయం హిందూ రావు, కోశాధికారి రమేష్, జిల్లా కార్యదర్శి హేమంత్ షిండే, రాజు కమలాకర్ రెడ్డి, సుభాష్ జాదవ్, మహిపాల్, నవీన్, ఉపాధ్యాయులు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

పేపర్‌మిల్లులో ఎన్నికలు నిర్వహించాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘం ఎన్నికలు, ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు చేయడంతో పాటు అవయవ మార్పిడి చట్టంపై తెలంగాణ అసెంబ్లీలో సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రస్తావించారు. కాగజ్‌నగర్ పారిశ్రామిక పట్టణంలో సిర్పూర్ పేపర్ మిల్లు 2018లో పున్ర ప్రారంభమైందన్నారు. 2018 నుంచి 2025 వరకు 7 సంవత్సరాలుగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించలేదన్నారు. కారణం కార్మిక శాఖ, లేబర్ కమిషనర్ కానీ ఇప్పటివరకు చెప్పలేదన్నారు. కార్మికులను ఎస్పీఎం యాజమాన్యం అరగోస పెడుతుందన్నారు. క్యాంటీన్ లేదు, సెలవులు ఇవ్వకుండా అకారణంగా ఇబ్బందులకు గురిచేస్తూ, కారణం లేకుండా సస్పెండ్ చేస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. లేబర్ కమిషనర్, మంత్రి శ్రీధర్ బాబుకు అనేక మార్లు కలిసి విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. లేబర్ డిపార్ట్మెంట్‌లో కింది స్థాయి అధికారులు యాజమాన్యంతో కుమ్మక్కై, ఎన్నికలు వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. వెంటనే యూనియన్ ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో రోజుకు 70 రోడ్డు ప్రమాదాలు జరిగి 22 మంది చనిపోతున్నారన్నారు. హైవేల మీద తెలంగాణ రాష్ట్రం మొత్తం ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. మెడికల్ కళాశాలలకు ట్రామా కేర్ సెంటర్లను అనుసంధానం చేయాలన్నారు. తను ఒక డాక్టర్‌గా ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాని తెలిపారు. నిమ్స్ ఆస్పత్రిలో పేషెంట్లకు వెయిటింగ్ లిస్టు ఎక్కువగా ఉంటుందని, దానికి ప్రత్యామ్నాయం కనుగొని మెరుగైన వైద్యం అందించాలన్నారు.

లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..?

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్‌పీ



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్‌పీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పదవ తరగతి పేపర్ లీకేజీని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై అట్రాసిటి కేసు పెడుతారా అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెటిఆర్ దళితులను ఏం అన్నారని, ఏం చేశారని అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం పెట్టినందుకా..సచివాలయానికి అడగకుండానే అంబేడ్కర్ పేరు పెట్టినందుకా అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అట్రాసిటీ కేసు పెట్టాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయకుండా పక్కదారి పట్టించినందుకు కేసు నమోదు చేయాలని, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడు అని సంబోంధించి అవమానించినందుకు కేసు పెట్టాలన్నారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డికి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం కూడా చేత కాలేదని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పోలీసు యంత్రాంగం భద్రత కల్పించడంలో వైఫల్యమైందన్నారు. పోలీసులు, అధికారులు, ఇన్విజిలేటర్లు అందరు ఉండగా నిందితుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వెళ్లాడో చెప్పాలన్నారు. ఏ తప్పు చేయకపోయినా డిబార్ అయిన విద్యార్థిని భవిష్యత్ ఏంటాని ప్రశ్నించారు. తెలంగాణ హైకోర్ట్ డివిజన్ బెంచ్ ఒక కేసులో ఒకే ఎఫ్ఐఆర్ పెట్టాలని చెప్పినా ఈ కేసులో మూడు ఎఫ్ఐఆర్‌లు ఎలా నమోదు చేస్తారన్నారు. అందుకే కెటిఆర్‌పై పెట్టిన అట్రాసిటీ కేసును తొలగించాలి, పేపర్ లీకేజీకి కారణమైన అసలైన నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేవారు. స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నియోజకవర్గానికి చేస్తున్నది ఏమీ లేదన్నారు. ఆయన హయాంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి ఘోరంగా ఉందని, ప్రభుత్వ దవాఖానలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామాల్లో ఉండే హెల్త్ సెంటర్లు ఎప్పుడూ మూసే ఉంటున్నాయని, గత్యంతరం లేక ప్రజలు ప్రయివేట్ వైద్యం కోసం వెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యేకు చెందిన ప్రజా లైఫ్ హాస్పిటల్ బాగుంటే చాలు, ప్రజలకు ఏమైనా ఆయనకు అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనపై ఎమ్మెల్యేకు అవగాహన లేదని దమ్ముంటే ప్రధానితో మాట్లాడాలని, ప్రభుత్వంతో మాట్లాడి బాధితులకు సాయం అందించాలన్నారు. బెజ్జూర్‌లో పాత పోలీస్ స్టేషన్ స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని, పై అధికారులు నోటీసులు ఇచ్చినా, స్థానిక పోలీసులు అడ్డుకోవడం లేదన్నారు.

ప్రజాభవన్‌కు వచ్చే జిల్లా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలకు సంబంధించి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై అర్జీలు సమర్పిస్తున్నారని, జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు హైదరాబాద్ వరకు వస్తున్నాయని, ఆయా దరఖాస్తుల సంబంధిత జిల్లాలకు వచ్చిన దరఖాస్తులను పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద వచ్చిన దరఖాస్తులపై విచారించి గ్రామపంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బందితో సమగ్ర విచారణ జరిపించి అర్హులైన వారికి పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతం, ప్రజావాణి విభాగం పర్యవేక్షకులు సునీల్, సమంత అధికారులు పాల్గొన్నారు.

రేపు కాగజ్‌నగర్‌లో జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 29న కాగజ్‌నగర్ పట్టణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపోలో ఫార్మసీలో 100 ఉద్యోగాలు, స్టాఫింగ్ టైటాన్ ప్రయివేట్ లిమిటెడ్‌లో మరో 100 ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని, అపోలో ఫార్మసీ ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ అర్హత కలిగి ఉండాలని, స్టాఫింగ్ టైటాన్ ప్రయివేట్ లిమిటెడ్ ఉద్యోగాలకు ఎస్ఎస్సీ నుండి ఏదైనా డిగ్రీ పూర్తయి ఉండాలని, ఆసక్తి అర్హత గలవారు సరైన ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు కాగజ్‌నగర్ డిగ్రీ కళాశాలలో హాజరుకావాలన్నారు.

డిగ్రీ కళాశాలలో టాస్క్ ట్రైనింగ్ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) తరగతులను కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తరగతులకు తప్పకుండా హాజరై, వివిధ విషయాలు నేర్చుకోవడం ద్వారా ప్రావీణ్యం సంపాదించుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఇలాంటి తరగతులు వినడం ద్వారా విషయ పరిజ్ఞానమే కాకుండా అర్హత గల ఉద్యోగం పొందడంలో ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ జనార్దన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేశ్వర్ విద్యార్థులకు ఇలాంటి తరగతులు హాజరు కావడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు, విద్యార్థులు, టాస్క్ శిక్షకులు సాయి కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

గుడుంబా స్థావరాలపై దాడి

నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ మండలం పొక్కూర్ గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై చెన్నూర్ సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పొక్కూర్ గ్రామంలో కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు సీఐ దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా 500 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేశారు. సంఘటనా స్థలంలో 6 లీటర్ల గుడుంబా, 30 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా సక్రమమైన ధృవపత్రాలు లేని50 మోటార్ సైకిళ్ల సీజ్ చేశామన్నారు. నిషేధిత గుడుంబా తయారు చేసినా విక్రయించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా తయారీదారులకు సంబంధించిన సమాచారం తమ వద్ద ఉందన్నారు. ఇకనైనా గుడుంబా తయారి మానుకోవాలని సూచించారు. గుడుంబా తయారీ, విక్రయంతో పాటు నిషేధిత నకిలీ పత్తి విత్తనాల విషయంలో పోలీస్ నిఘా ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా యువకులు నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

నకిలీ విత్తనాలు వాడొద్దని పోలీసుల ర్యాలీ

నవతెలంగాణ-తాండూర్



నకిలీపత్తి విత్తనాలు వాడకం వలన జరిగే అనర్థాలు గురించి రైతులకు తెలియజేస్తూ గురువారం నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్జలుద్దీన్, ఎస్సై ప్రసాద్ వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ పత్తి విత్తనాలు వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి రైతులకు వివరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు కొనుగోలు జరిపి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు, రాజకీయ నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల దందా..

- అనుమతిలేని విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు
- పర్యావరణానికి ముప్పంటున్న శాస్త్రవేత్తలు
- రైతులను అప్రమత్తం చేయడంలో వ్యవసాయశాఖ విఫలం
- పోలీసుల విస్తృత దాడుల్లో పట్టుబడుతున్న వైనం



ఇటీవల పట్టుబడిన నకిలీ విత్తనాలు, నిందితులతో పోలీస్ అధికారులు(ఫైల్)

నవతెలంగాణ-తాండూర్

ప్రభుత్వా అనుమతి లేని బిజీ-3 నకిలీ విత్తనాల వాడకాన్ని వ్యవసాయ శాఖ నిలువరించలేక పోతుంది. కలుపు సమస్యను అధిగమించడానికి రైతులు బిజీ-3 విత్తనాలను వాడి, గ్లైపోసెట్ రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. గ్లైపోసెట్ రసాయన పిచికారి వల్ల పర్యావరణం దెబ్బ తింటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రైతులు బిజీ-3 విత్తనాల వాడకానికి మొగ్గు చూపడంతో నకిలీ విత్తనాల వ్యాపారం అదే స్థాయిలో సాగుతోంది. సరికి సరి లాభం ఉండడంతో అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. అక్రమ వ్యాపారులు వివిధ మార్గాల్లో పోలీసుల కండ్లు కప్పి బిజీ-3 విత్తనాలను అక్రమంగా రవాణా చేస్తున్నారు. అక్రమ వ్యాపారులపై పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేస్తున్న పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతున్నారు.

రైతులు బిజీ-3 వైపు ఎందుకు ముగ్గు..?

బిజీ-3 విత్తనాలను నాటిన రైతులు 40 రోజుల పత్తిపైరు గ్లైపోసిట్ రసాయనాన్ని పిచికారి చేయడం వల్ల కలుపు మొక్కలు చనిపోయి కేవలం బిజీ-3 విత్తనాల పత్తి మొక్కలు మాత్రమే బతుకుతాయి. దీంతో రైతులకు కూలీల ఖర్చు లేకుండానే కలుపు సమస్య తీరుతుంది. కూలీల కొరతను అధిగమించడానికి శ్రమ తగ్గించుకోవడానికి బిజీ-3 విత్తనాల వైపు చూపుతున్నారు.

బిజీ-3 వాడకం వల్ల నష్టం..?

బిజీ-3 విత్తనాలు వాడి గ్లైపోసెట్ రసాయనాన్ని పిచికారి చేయడం వల్ల పర్యావరణం దెబ్బ తినడమే కాకుండా అనేక నష్టాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి కలుషితమై క్యాన్సర్ వంటి ప్రమాదమైన వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. పత్తిపైరులో పనిచేసే కూలీలకు ప్రాణాంతకమైన జబ్బులు వచ్చే అవకాశాలున్నాయి. భూసారం దెబ్బతింటుంది. గ్లైపోసిట్ రసాయనం పిచికారి చేసిన పైరును పశువులు తినడం వల్ల పాల ఉత్పత్తుల ద్వారా మనసులకు హాని కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కలుపు మొక్కలతో పాటు ఔషధ గుణాలున్న మొక్కల సంతతి అంతరించిపోతుంది. మిత్ర పురుగుల సంతతి నశిస్తుంది. పరిసర ప్రాంతాల్లోని పంటల్లో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

అవగాహన కల్పించలేకపోతున్న వ్యవసాయ శాఖ

బోల్ గార్డ్-3 విత్తనాలు, గ్లైపోసెట్ రసాయనం వాడటం వల్ల అనేక అనర్థాలున్నాయన్న విషయాన్ని వ్యవసాయ శాఖ రైతులకు వివరించలేకపోతోంది. కలుపు నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్న రైతులకు అవగాహన కల్పించలేకపోతోంది. సాధారణ పత్తిపైరులో కలుపు నివారణ మార్గాలను రైతులకు వివరించలేకపోతోంది. ప్రధాన పంట పత్తిలో రైతులు దిగుబడులు సాధించేందుకు శిక్షణా తరగతులు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, బిజీ-3 విత్తనాల వాడక విషయంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలున్నాయి. మండల స్థాయిలో 2500 ఎకరాలకు ఒక ఏఈఓ విధులు నిర్వహిస్తున్నారు. ఏ క్షేత్రంలో ఏ రైతు ఏ విత్తనాన్ని వేస్తున్నాడో అన్న విషయం క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులకు తెలియకపోవడం శోచనీయం. విత్తనాల ఎంపిక ప్రత్యామ్నాయ మార్గాలను రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

పోలీసుల విస్తృత దాడులు

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి సబ్ డివిజన్‌లో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అనుమానితుల ఇండ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు చేపడుతున్నారు. ఎప్పటికీ జిల్లాలోని వివిధ మండలాల్లో గడిచిన నెల రోజుల్లో పోలీసులు 7.10 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు .18 మందిపై కేసులు నమోదు చేశారు. మూడు వాహనాలను సీజ్ చేశారు. అయిన విత్తనాల దందను పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతున్నారు.

గ్రామాల్లో చైతన్యం రావాలి...



శివకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్

నిషేధిత గ్లైపోసిట్ వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి గ్రామాల్లో చైతన్యం రావాలి. బిజీ-3 విత్తనాల వాడకాన్ని గ్రామస్థాయిలో నిషేధించేందుకు కట్టుబాట్లను ఏర్పాటు చేసుకోవాలి. వ్యవసాయ శాఖ రైతులకు మహిళా సంఘాలకు విద్యావంతులకు గ్లైపోసిట్ వల్ల జరిగే అనర్థాలను గురించి అవగాహన కల్పించాలి. పరిసరాలు పర్యావరణం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బిజీ-3 విత్తనాల వాడకాన్ని సంఘటితంగా నిర్మూలించాలి. సాధారణ పత్తి పైరులు కూడా ప్రభుత్వ అనుమతి పొందిన పిండి మిథాలి, హిట్‌వీడ్ లాంటి కలుపు మందులను వాడి కలుపు నిరోధించవచ్చు.

నకిలీ విత్తనాల కేసులో పట్టుబడితే కఠిన శిక్షలు



కుమారస్వామి, సీఐ తాండూర్

నకిలీ విత్తనాల కేసులో పట్టుపడితే కఠినమైన శిక్షలు అమలులో ఉన్నాయి. దోపిడీ దొంగతనం గుండాయిజం వంటి కేసులకు అమలుపరిచే పిడి యాక్ట్‌ను నమోదు చేస్తాం. తాండూర్ సర్కిల్ పరిధిలోని తాండూర్, భీమిని, కన్నెపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో 18 మందిని అరెస్టు చేశాం. 6.81 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నాం. అనుమానితులు పాత నేరస్తుల ఇండ్లలో సోదాలు నిర్వహిస్తున్నాం. వ్యవసాయ రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు విత్తనాలు నాటే సమయంలో క్షేత్రస్థాయి తనిఖీలు చేపడతాం.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-జన్నారం

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మండల సర్పంచులను గురువారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచులకు వచ్చే బిల్లులను బడ్జెట్‌లో కేటాయించి ఆమోదముద్ర వేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో సంతోశ్, రవి ఉన్నారు.

సిబ్బంది నిర్లక్ష్యం..
కుటుంబ సభ్యులకు భారం



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే రోగులను తరలించేందుకు సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో ఆ భారం అంత కుటుంబ సభ్యుల పైనే పడుతోంది. క్యాజువాలిటీ, ఇతర విభాగాలకు రోగులను తరలించే సిబ్బంది అందుబాటులో లేక రోగితో వచ్చిన కుటుంబ సభ్యులే ఇలా స్ట్రెచర్, వీల్ చైర్స్‌లో లోపలికి తరలించుకుంటున్నారు. ఎక్కడెక్కడి నుండో వైద్యం కోసం ఇక్కడికి వస్తుంటారు రోగులు. హాస్పిటల్ ఆవరణలోకి రాగానే పేషెంట్స్‌ను లోపలికి తరలించేందుకు ఉండాల్సిన వార్డ్ బాయ్స్, పేషెంట్ కేర్ విభాగంలో పని చేసే సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, లోపలికి వెళ్లి సెక్యూరిటీకి, ఇతర సిబ్బందికి సమాచారం అందించిన ఎవరు పట్టించుకోవడం లేదని చెప్తున్నారు రోగి తరపు అటెండర్లు. సిబ్బంది వచ్చి సాయం చేస్తారేమో అని ఎదురు చూసిచూసి ఎవరు రాకపోవడంతో తామె స్వయంగా లోపలికి తీసుకెళ్తున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రబుత్వ హాస్పిటల్ వెళ్లాలంటేనే భయపడుతున్న జనాలకు ఎంట్రన్స్‌లోనే చుక్కలు చూపిస్తున్నారు సిబ్బంది.

వాచకం ద్వారా అక్షరాలు నేర్పించాలి



నవతెలంగాణ-కాసిపేట

చదువురాని అమ్మా నాన్నలకు బంధువులకు వాచకం ద్వారా అక్షరాలను నేర్పించాలని జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని ధర్మారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా వయోజన విద్యాధికారి ఏ.పురుషోత్తం నాయక్ ఆధ్వర్యంలో అమ్మా నాన్నకు చదువు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చదువు నేర్పించే విద్యా వాచకాన్ని విద్యార్థులకు అందించారు. వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ కాసిపేట మండలాన్ని వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యతగా చేయడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇది వరకే వాలంటీర్ల ద్వారా చదువు నేర్పడం, కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ వంతు సహకారం కూడా అవసరం ఉందని మీకు అందుబాటులో ఉన్న చదువురాని వయోజనులు అమ్మ నాన్నలు, ఇతర బంధువులకు వాచకం ద్వారా అక్షరాలు నేర్పాలని విద్యార్థులను కోరారు. డీఆర్పీ కే.జనార్ధన్ చదువురాని వయోజనులకు పుస్తకం ద్వారా చదువు ఎలా నేర్పాలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు వాచకాలను, పెన్సిళ్లను అందంఇచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉమ్మడి గ్రామాలైన జన్నారం, పొన్కల్, అక్కపెల్లి గూడెం గ్రామాలను ఐక్యం చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఆ గ్రామాల వ్యవస్థాపకుడు ఎరుకల రాజుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అలీం తెలియజేశారు. గౌరవ అధ్యక్షులుగా గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్, అధ్యక్షుడిగా తాళ్లపెల్లి రాజేష్, ఇన్‌చార్జిగా హైమద్ పాషా, ఉపాధ్యక్షులుగా మహ్మద్ సమీర్, కట్లకుంట గంగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్, శేఖర్ సింహరాజు, దుమల్ల లింగన్న, ప్రధాన కార్యదర్శులుగా బద్దపురం శివరామకృష్ణ, గట్ల చందూ మణికంఠ, ప్రచార కార్యదర్శులుగా జునూగూరి లక్ష్మణ్, హబీబ్, కార్యదర్శులుగా కలీమ్, కట్లకుంట సురేష్, రాసమల్ల అశోక్, కోశాధికారిగా మద్రిపెల్లి అంజయ్య, అధికార ప్రతినిధిగా కిరణ్ సింహరాజు, మేడిషెట్టి రవికుమార్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా సాదిక్ గుండారపు రాజేష్, ముఖ్య సలహదారులుగా బొయిని శేఖర్, బట్టల రాకేష్ గౌడ్, బొంతల లక్ష్మణ్, సలహాదారులుగా జిలకర పోషన్న, బుర్రగడ్డ వెంకటేష్ సాదిక్ బాబా, కార్యవర్గ సభ్యులుగా ఉప్పు వేణు, కొండ గోపాల్, గుండా ప్రశాంత్, ముత్తంగి, మహేశ్, షకీర్‌లను ఎన్నుకున్నారు. ఐదు సంవ్సరాలుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతూ ఎన్నో సేవా కార్యక్రమల్లో ముందుంటూ వస్తున్నా వారికి పదవులు దక్కడం వారికి అరుదైన గౌరవంగా భావిస్తున్నామన్నారు. నూతన కార్యవర్గాన్ని దుమల్ల ఎల్లయ్య, మెరుగు సత్యగౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, ఖాదర్ ఖాన్, లింగం అంజన్న అభినందించారు

ఆర్థోపెడిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-మంచిర్యాల

మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వైశ్య భవన్‌లో నిర్వహించిన మెగా ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సీఆర్ హరీష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో 250 మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. యశోద ఆస్పత్రికి చెందిన వైద్యులు హరీష్, చైతన్య, రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఫిజియోథెరపీ, ఎక్సరేతో పాటు అవసరమైన వారికి చికిత్సలపై సూచించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ సిరిపురం రాజేష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అవసరమైన చోట వైద్య సేవలను అందించడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి సేవలు అవసరం ఉన్న వాసవి క్లబ్ ముందుంటుందని పేర్కొన్నారు. వైద్యులు డాక్టర్ సీఆర్ హరీష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చాలామందికి మోకాళ్ల నొప్పులు వస్తున్నాయని, ఇలాంటి వారికి ప్రత్యేకమైన అత్యాధునిక చికిత్సతో నయం చేయడం జరుగుతుందని యశోద ఆస్పత్రిలో ఎప్పుడు మోకాళ్ళ ఆపరేషన్లకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో తక్కువ ఖర్చుకు అవసరమైన ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటీవలి కాలంలో ఆర్థోపెడిక్ సమస్యలను చాలామంది ఎదుర్కొంటున్నారని, వాసవి క్లబ్ లాంటి స్వచ్ఛమైన సంస్థ చేపట్టే శిబిరాల ద్వారా ఉచితంగా సేవలు వినియోగించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో యశోద ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ పాలకుర్తి నవీన్ కుమార్, వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సేవ కుంకుముట్టి వెంకటేశ్వర్లు, వైస్ గవర్నర్ పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్, రీజియన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, జిల్లా క్యాబినెట్ అధికారి ఉత్తూరి రమేష్, జోన్ చైర్మన్ రావుల సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, కార్యదర్శి చిలువేరు మహేష్, కోశాధికారి రాచకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ

నవతెలంగాణ-మందమర్రి

ఆస్తి పన్ను బకాయిలు పూర్తిగా చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ ఉంటుందని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ 25మార్చి2025 తేదీన ఇచ్చిన జీఓ ఆర్టీ నం.154 ప్రకారం 31మార్చి2024 వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను 2024-25 ఆస్తి పన్నుతో కలిపి కట్టే వారికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ క్రింద 90శాతం వడ్డీ మాఫీ చేసేలా ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఈ అవకాశం మార్చి 31వరకు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎంఈఓ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కొత్తపేట(బి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంఈఓ విజయకుమార్ ప్రారంభించారు. గురువారం ఆయన ఆ పాఠశాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులకు పాఠాలు త్వరగా అర్థమవ్వడానికి ఏఐ కంప్యూటర్లు ఉపయోగపడుతాయన్నారు.



లారీలో ఇరుక్కొని 4 గంటలు నరకయాతన

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ
- ప్రమాదంలో క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్
- తీవ్రంగా శ్రమించి రక్షించిన పోలీస్, 108, ఫైర్ సిబ్బంది



క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీస్తున్న అధికారులు, స్థానికులు

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమగూడెం ఓవర్ బ్రిడ్జిపై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇనుము లోడ్‌తో ఆగి ఉన్న లారీని ఇనుప రాడ్లతో వెళ్తున్న మరో లారీ వెనుకాల నుంచి ఢీకొట్టింది. ఢీకొట్టిన లారీలో ఉన్న డ్రైవర్ గుర్జిత్ సింగ్ లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. వెంటనే సమాచారాం అందుకున్న ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పెట్రో కార్ ఏఎస్ఐ బూర రవీందర్, బ్లూకోల్ట్ పీసీ సాజన్లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అన్ని శాఖల సిబ్బందిని అప్రమత్తం చేశారు. ముందుగా మంటలు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తగా ఫైర్ ఇంజన్‌తో నీళ్ల చల్లారు. పోలీసులు, 108 సిబ్బంది, ఫైర్ సిబ్బందితో కలిసి నాలుగు గంటల పాటు శ్రమించి క్యాబిన్‌లో ఇరుక్కున్న భయటకు తీశారు. క్యాబిన్లో ఇరుక్కున్నంతసేపు 108 సిబ్బంది ఆక్సిజన్, ఫ్లూయిడ్స్ అందించి చికిత్స అందించారు. నాలుగు గంటల పాటు క్యాబిన్‌లో డ్రైవర్ నరకయాతనకు గురయ్యారు. డ్రైవర్‌కు ధైర్యం చెప్పకుంటూ నాలుగు గంటల పాటు శ్రమించి అతి కష్టం మీద భయటకు తీసి 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. కాళ్లు విరిగిపోయి తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొట్టిన లారీ మధ్యప్రదేశ్ నుంచి బెంగుళూర్ వైపుకు ఐరన్ లోడ్‌తో వెళుతుండగా ఫ్లైఓవర్‌పై మరో లారీ నిలిచిపోయి ఉండడంతో వెనుకాల నుంచి ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జి మధ్యలో ప్రమాదం జరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింది నుంచి వాహనాలను మళ్లించారు.

వైకల్యాన్ని అధిగమించి ముందుకు సాగాలి

నవతెలంగాణ-మంచిర్యాల

దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో రాణించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, అలింకో సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అలింకో సంస్థ ప్రతినిధులు రంజిత్‌రెడ్డి, రిషిగుప్తాలతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టీఫెన్ హాకిన్ పూర్తి అంగవైకల్యం కలిగి కదలలేని స్థితిలో మనోధైర్యంతో ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదిగాడని, దివ్యాంగులకు ఆదర్శంగా నిలిచాడని, సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. కొంత మంది 70 నుండి 90 శాతం వరకు అంధత్వం కలిగి ఉంటారని, అటువంటి వారికి కంటి లెన్సు అందించి కంటి చూపు మెరుగుపర్చవచ్చని తెలిపారు. చెవుటి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. దివ్యాంగత్వం ఉన్న వారు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేస్తూ సాధారణ ప్రజల్లా అన్ని రంగాలలో రాణిస్తునారన్నారు. పుట్టిన పిల్లల్లో దివ్యాంగ లోపాలు గుర్తిస్తే చిన్నతనం నుంచి వారికి ప్రత్యేక అవసరాలను అందించాలన్నారు. సైనికులుగా



పని చేసి ప్రమాదాలలో కాలు, చేతులు కోల్పోయిన వారికి రోబోటిక్ అవయవాలు ఏర్పాటు చేయడంతో వారు అందరిలా సాధారణ జీవితం గడుపుతారని, ఏ సందర్భంలోను ధైర్యాన్ని కోల్పోకూడదని తెలిపారు. అలింకో సంస్థ ద్వారా 17 లక్షల 50 వేల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, బ్రెయిలీ కిట్లు, సీపీ చైర్లు మొత్తం 215 ఉపకరణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యోగాసాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం



నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల కేంద్రంలో రామచంద్రమిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన యోగాసాధన కార్యక్రమం శారీరక, మానసిక ఆరోగ్యానుభూతిని కలిగించిందని అభ్యాసకులు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు గీతా స్కూల్ (గుడ్‌మార్నింగ్ స్కూల్) ఆవరణలో ఉచిత యోగా ధ్యానోత్సవంలో స్థానికులు సుమారుగా 50మంది పాల్గొన్నారు. ధ్యానోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు యోగాసాధన చేసిన అభ్యాసకులు వారి అనుభవాలను వేదిక మీదుగా వెల్లడించారు. యోగాసాధన చేసిన మూడు రోజులు శారీరకంగా, మానసికంగా ఆనందానుభూతిని కలిగించిందని పోటు మురళీధర్ రెడ్డి, సాయిని లక్ష్మినారాయణ, గుండా శ్రీనివాస్ పేర్కొన్నారు. యోగాసాధన శిక్షకులు పర్స శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ధ్యానోత్సవం మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమంగా ముగించిన ప్రతి ఆదివారం ఉదయం 7.30 గంటలకు యోగాధ్యానం నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న వారందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యోగాధ్యాన సాధనను మరింతగా అభ్యసించుటకు రామచంద్ర మిషన్ ద్వార అభ్యాసకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. యోగాధ్యానోత్సవం నిర్వహించుకునేందుకు సహకరించిన గీతా స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ మాదాడి శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఆదిలాబాద్
శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

గ్రామాల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలలో లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలలో ప్రదర్శించేందుకై ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. 6-3 సైజులలో ఒక ఫ్లెక్సీలో దాదాపు 35 నుంచి 40 మంది రైతుల పేర్లు ప్రచురించాల్సి ఉంటుందని తెలిపారు. దాదాపు 2000 ఫ్లెక్సీలు అవసరమగునని, ఒక్కో ఫ్లెక్సీ గరిష్ట ధర రూ.350గా నిర్ణయించామన్నారు. ఆసక్తి గలవారు జిల్లా వ్యవసాయశాఖ అధికారి, నిర్మల్ పేరు మీద పదివేల రూపాయల డీడీని (ఎస్బీఐ బ్యాంకు) తీసి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల ప్రాంగణంలోని మొదటి అంతస్తులో గల 27వ నెంబరు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈనెల 27వ తేదీ నుంచి 29 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలలోపు అన్ని పని వేళలలో జీఎస్టీ పత్రాలతో కలిపి సమర్పించాలన్నారు. 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ దాఖలు చేసిన వారందరి సమక్షంలో టెండరు ఖరారు చేయబడునన్నారు.

సండ్రల్ పహాడ్‌లో శ్రమదానం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సండ్రల్ పహాడ్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను, కొమ్మలను గ్రామ యువకులు స్థానిక పెద్దలతో కలిసి శ్రమదానం చేసి తొలగించారు. గ్రామాభివృద్ధిలో యువకులు తమ వంతు కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, గ్రామస్తులు గోలేటి స్వామి, కాల్వ మల్లేశ్, దాడి గట్టయ్య, చంద్రమోళి, యువకులు పాల్గొన్నారు.



శాస్త్రీయతతో మంచి ఫలితాలు పొందాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతులు వ్యవసాయంలో పెరుగుతున్న యాంత్రికరణ ఉపయోగించుకోవడంతో పాటు నిర్దేశిత పద్ధతులు వాడి మంచి ఫలితాలు పొందాలని జాతీయ గిడ్డంగుల కార్పొరేషన్ బృంద సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు కృష్ణ సంబంధం పేరుతో రెండు రోజుల పాటు వ్యవసాయ విధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో పెరుగుతున్న శాస్త్రీయ విధానాలను రైతులు అవలంభించాలని సూచించారు. అలాగే పంట కోత పూర్తయిన తర్వాత నిర్నీతమైన విధానాలను పాటిస్తే దిగుబడి ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందని వివరించారు. పంట కోత ఇతర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు చిరంజీవి, రాము పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నికలపై అవగాహన

నవతెలంగాణ-జైనూర్

ఒకే దేశం ఒకే ఎన్నికలపై అవగాహన వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు అవగాహన కల్పించారు. బుధవారం జైనూర్, సిర్పూర్(యు), లింగపూర్ మండలాల్లో గురువారం ఒకే దేశం ఒకే ఎన్నికపై నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలంతో కలిసి ముఖ్యాతిథులుగా హాజరై మాట్లాడారు. జమ్లి ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశం ఎంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్రాల్లో వేరువేరుగా ఎన్నికలు చేపట్టడం ద్వారా ఎలక్షన్ కోడ్ ఉండటంతో మూడు నెలల పాటు సంక్షేమ, అభివృధి కార్యక్రమాలు ఆగిపోతున్నయని, అలాగే ఎన్నికల ఖర్చు భారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆసిఫాబాద్ మండల కన్వీనర్ గడ్డల కరణ్, ఆయా మండలాల కన్వీనర్‌లు, కో కన్వీనర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పోస్టుల భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బస్తీ దవాఖానాల్లో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక స్టాఫ్ నర్స్, సహాయ సిబ్బంది రెండు, చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఎన్‌సీడీ విభాగంలో ఒక స్టాఫ్‌నర్స్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తారీఖు వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోగా సమీకృత జిల్లా కార్యాలయ భవనం సముదాయంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో అందించాలని పేర్కొన్నారు.

ఎలక్ట్రీషియన్‌కు సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి సీహెచ్‌పీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ మెడికల్ బోర్డు ఇన్‌వాల్యుడేషన్ పొందిన ఏఐటీయూసీ సీనియర్ కార్యకర్త రామయ్యను ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఎంబడి రామయ్య ఆధ్వర్యంలో గురువారం సన్మానించి అభినందించారు. ఇందులో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్, జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ ఆదాం సమి , గజ్జల రాజయ్య, అమర్ సింగ్, మెకానికల్ ఫోర్‌మెన్‌లు సంతోష్ కుమార్, రాజేష్, సురేష్ కోరి, కాశి శ్రీనివాస్, అడిగోప్పల సారయ్య, శ్రీపాల్, కుమారస్వామి, కంబాల రాయలింగు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని పెరుకవాడ, మండోకర్‌వాడలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ యువ మోర్చా అధికార ప్రతినిధి యెలగతి సుచిత్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిషన్ భగీరథ నల్లాలు బిగించి నాలుగేండ్లు కావస్తున్నా ఇప్పటివరకు చుక్కనీరు దిక్కులేదన్నారు. మిషన్ భగీరథ ఏఈ శైలేందర్‌కు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని అర్జగూడ పాఠశాలలో విద్యార్థులకు నీటి సరఫరా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్య త్వరితగతిన పరిష్కరించాలని, లేకుంటే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఇందులో బీజేపీ యువమోర్చా మండలాధ్యక్షుడు వికాస్, ఉపాధ్యక్షుడు దేవకరి సాయి, కార్యదర్శి దుర్గం అక్షయ్ పాల్గొన్నారు.

టీబీ పేషెంట్లకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలో గురువారం టీబీ రోగులకు పౌష్టిక ఆహార కిట్స్ పీహెచ్‌సీలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దాం మాట్లాడుతూ మండలంలోని టీబీ రోగులు మండల వ్యాప్తంగా 52మంది ఉన్నారని అందులో గురువారం 29 మందికి పౌష్టికాహారం కిట్స్ పంపిణీ చేశామన్నారు. పౌష్టిక ఆహార కిట్టులో ఆరు రకాల ఆహార పదార్థాలు ఉంటాయన్నారు. అవి బియ్యం, నూనె, పల్లీలు, పెసరపప్పు, కందిపప్పు, మైసూర్ పప్పు, ఉంటాయని తెలిపారు. ఈ ఆరు ఆహార పదార్థాలు టీబీ రోగాన్ని నయం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ రవీందర్, సూపర్‌వైజర్ సంతోష్, స్వర్ణలత, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ జేఏసీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ రిమ్స్ అవుట్ సోర్సింగ్ జేఏసీ కమిటీని ఈనెల 26న సీఐటీయూ కార్యాలయంలో ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో అవుట్ సోర్సింగ్ జేఏసీ నూతన కమిటీని వివిధ డిపార్ట్‌మెంట్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్టు తెలిపారు. కమిటీలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా బండ శ్రీనును ఎన్నుకున్నట్లు వెల్లడించారు. అలాగే జనరల్ సెక్రటరీగా అగ్గిమల్ల స్వామి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రాకేష్, వర్కింగ్ ప్రెసిడెండ్, దయానంద్, పుల్లూరి రవి, వైస్ ప్రెసిడెంట్‌గా స్వామి, సంతోష్, విజయ్, గుమ్ముల నరేష్, కోశాధికారిగా గోపాల్, అరుణ్, జాయింట్ సెక్రటరీ సకవుద్దిన్, రాజలక్ష్మి, లతను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఇంద్రవెల్లి వారసంత వేలం రూ.9.80 లక్షలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మేజర్ గ్రామపంచాయతీ 2025-26సంత్సరానికి సంబంధించిన వారసంత వేలం గురువారం ఈఓ సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలం వేయగా, కినక భీంరావ్ అనే వ్యక్తి రూ.9.80 లక్షలకు సొంతం చేసుకున్నాడు. గత సంవత్సరం కంటే ఈ యేడు రూ.3.50 లక్షల ఆదాయం అదనంగా వచ్చిందని ఈఓ తెలిపారు.

మట్కా స్థావరంపై పోలీసుల దాడి



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని గిమ్మ గ్రామంలో కటింగ్ షాప్ ఎదురుగా మట్కా నిర్వహిస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ ఎస్సై వి.పురుషోత్తం, ఏఎస్సై సిరాజ్, కానిస్టేబుల్స్ వికాస్, స్వామి కలిసి దాడి చేసి మట్కా నిర్వహిస్తున్నటువంటి ఆవునూరి శ్రీనివాస్ గ్రామం గిమ్మ అదుపులోనికి తీసుకుని అతని వద్ద గల రూ.25వేల నగదును, సెల్ ఫోన్ సీజ్ చేసి ఫోన్‌లో గల మట్కా చీటీలను స్వాధీనపరుచుకున్నారు. సామాన్య ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి అట్టి మట్కా డబ్బులను గిమ్మకు చెందిన ఏ2. మాధవ్, ఏ3. అశోక్ సామ్రాట్ మహారాష్ట్రలకు పంపుతున్నానని తెలిపారు. వారి ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ డి.సాయినాథ్ తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని, జిల్లాలో ఎక్కడ పేకాట, మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా పటిష్టం చేసినట్టు డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, జైనథ్ సీఐ డి.సాయినాథ్ తెలిపారు. జైనథ్ ఎస్సై, సిబ్బంది, ఏఎస్సై స్వామి, వికాస్, స్వామిలను అభినందించారు. మండలంలో ఎక్కడైనా పేకాట, మట్కా, గంజాయి, దేశీదారు వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే సమాచారం అందించాలని సీఐ ఫోన్ నెంబర్ 8712659916, జైనథ్ ఎస్సై నెంబర్ 8712659929 తెలిపారు. తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై.శోభ

నవతెలంగాణ-కాసిపేట

గ్రామీణ ప్రాంతాలలో నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు చైర్మన్ వై.శోభ అన్నారు. గురువారం మండలంలోని కొండాపూర్‌యాపలో నూతనంగా ఏర్పాటు చేసిన టీజీబీ ఆమె పలువురు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. టీజీబీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. కొండాపూర్‌యాప 931 టీజీబీ బ్రాంచ్ అన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేస్తుందన్నారు. ఇందులో రీజినల్ మేనేజర్ మురళి మనోహర్, సీఎంటీ రవి కిషోర్ రెడ్డి, ఎస్ఎంవో రఘు వీర శర్మ, ఆర్‌బీఓ పర్సనల్ నవీన్‌కుమార్, చీఫ్ మేనేజర్ శివకుమార్, బెల్లంపల్లి చీఫ్ మేనేజర్ ప్రశాంత్ బాలచంద్ర, ముత్యంపల్లి మేనేజర్ ఆర్‌జేడీపీ అన్సారీ, ఏఎంహెచ్ హబ్ మేనేజర్ సాధన, బ్రాంచ్ మేనేజర్ ముత్తె సాయికష్ణ ఉన్నారు.



సీఎం సారూ.. ఆదివాసులకు పట్టాలివ్వండి..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

సీఎం సార్.. సీతక్కా.. మావల మండలంలోని కొమురం భీం కాలనీ ఆదివాసులకు ఇండ్ల పట్టాల్విండని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బావోద్వగానికి గురయ్యారు. కాలనీవాసులు ఇండ్ల పట్టాల కోసం నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పక్కనే ఉన్న కోటీశ్వరులకు ఒక న్యాయం పేదలైన ఆదివాసులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. సమస్యలను సీఎం రేవంత్, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఇందులో కమిషన్ సభ్యులు నీలాదేవి, ప్రవీణ్, జిల్లా శంకర్, లక్ష్మీనారాయణ, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, ఆర్డీఓ వినోద్‌కుమార్, తహసీల్దార్, ఎస్సీ డీడీ సునీత, డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు పులి కల్పన, చుంచు రాజేందర్, బ్యాగరి వేణు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



స్థాయికి మించి వైద్యం అందిస్తే చర్యలు తప్పవు



- రెండు డయాగ్నోస్టిక్ సెంటర్లు సీజ్

నవతెలంగాణ-నేరడిగొండ

స్థాయికి మించి వైద్యం అందిస్తే కఠిన చర్యలు తప్పవన్న వైద్యశాఖ అధికారులు హెచ్చరించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న రెండు డయాగ్నోస్టిక్ సెంటర్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ నిబంధనల మేరకే వైద్యం అందించాలన్నారు. రిజిస్ట్రేషన్ లేని కారణంగా రెండు డయాగ్నోస్టిక్ సెంటర్ సీజ్ చేశామన్నారు. రిజిస్ట్రేషన్ కానీ ల్యాబ్ యజమానులు ప్రాక్టీస్నర్స్ వెంటనే డీఎంహెచ్ఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో డీఈఎంఓ రవిశంకర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ వెంకట్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పండగలు కలిసిమెలిసి జరుపుకోవాలి

నవతెలంగాణం-ఆదిలాబాద్

శాంతి సామరస్యంతో మెలుగుతూ, కులమతాలకు అతీతంగా అందరు పండగలను కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని బేల మాజీ ఎంపీపీ కుంట రఘుకుల్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బేల మండల కేంద్రంలోని మదీనా మసీద్ ఆవరణలో ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. విందులో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండ్లు, ఫలహారాలు ఆరగించారు. ఈ కార్యక్రమంలో మౌలానా, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం ప్రమోద్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంభీర్ ఠాక్రె నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

ఆసిఫాబాద్ : ప్రయాణికురాలికి సర్టిఫికెట్లు తిరిగి అందచేసి డిపోకు చెందిన కండక్టర్ కేజే రావు తన నిజాయితీని చాటుకున్నారు. డిపో మేనేజర్ రాజశేఖర్ వివరాల ప్రకారం ఆసిఫాబాద్ నుంచి చంద్రపూర్ వెళ్తున్న బస్సులో ప్రవళిక అనే ప్రయాణికురాలు బెండార కాలేజీ వద్ద దిగిపోతూ తన ముఖ్యమైన సర్టిఫికెట్లను బస్సులోనే మరిచిపోయారు. బస్సును తనిఖీ చేస్తుండగా కండక్టర్ కేజే రావు వాటిని గుర్తించి, వెంటనే డిపో అధికారులకు సమాచారం అందించారు. సర్టిఫికెట్లలోని వివరాల ఆధారంగా ప్రవళిక ఆచూకీ తెలుసుకుని ఆమెకు సురక్షితంగా వాటిని అందజేశారు. కండక్టర్ నిబద్ధతను ప్రయాణికులు అభినందించారు.



బార్ అసోసియేషన్ ఎన్నికలు



నవతెలంగాణ-ఉట్నూర్

ఉట్నూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా బాపు రెడ్డి, కార్యదర్శిగా బానోత్ జైవంత్‌రావు, ఉపాధ్యక్షుడిగా బానోత్ జగన్, కోశాధికారిగా కురివేత శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా చీమా నాయక్, స్పోర్ట్స్ కార్యదర్శిగా నునావత్ తిరుపతి ఎన్నికైనట్లు అధికారి కూడేలి అశోక్ తెలిపారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-లక్సెట్టిపేట

ఇటీవల కురిసిన వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వానకు లక్సెట్టిపేట, దండేపల్లి మండలాల్లో రైతులు వేసిన వరి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిలిందని, వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

అవకతవకలపై ఎంపీడీఓకు వినతి

రెబ్బెన : అరు గ్యారంటీల్లో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన మండలంలోని పాసిగాం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకల పై గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు ఎంపీడీఓ వినతిపత్రం అందించారు. అర్హులందరికీ న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రేమ్‌సాగర్, సతీష్, సునీల్, మహేందర్‌గౌడ్, వెంకటేష్, సంతోష్, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాపర్తి రవీందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది రాపర్తి రవీందర్ ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి పీసీ జైన్, సహాయ ఎన్నికల అధికారి నికోడే రవీందర్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవి పోటీల్లో బోనగిరి సతీష్ బాబు, రాపర్తి రవీందర్ ఉండగా సతీష్ బాబుపై 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 46 ఓట్లు పోలుకాగా రవీందర్‌కి 28 రాగా సతీష్ బాబుకు 18 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. రాపర్తి రవీందర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు ఎన్నికల పరిశీలకులు ప్రకటించారు. వరుసగా రెండోసారి రవీందర్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా న్యాయవాదులు రవీందర్‌ను అభినందించారు. ఉపాధ్యక్షులుగా చంద్రకుమార్, ప్రధానకార్యదర్శి ఎం.చరణ్, సంయుక్త కార్యదర్శి ఎల్.నగేష్, కోశాధికారి ఎం.రామకృష్ణ, గ్రంధాలయం కార్యదర్శి కుమారం లాల్‌షా, మహిళ ప్రతినిధి గాయత్రి, మధురిమ, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి కిషోర్ కుమార్ ఎన్నికయ్యారు.

ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తులు

నవతెలంగాణ-ఉట్నూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ తరుపున వారికి ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్‌ను ఇస్తామని, బాలురు, బాలికలకు హాస్టల్ వసతి సౌకర్యం కూడా ఏర్పాట్లు చేశామని ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణితం, భౌతిక, రసాయన విషయంలో కేబీ కాంప్లెక్స్ ప్రాంగణంలో పరీక్ష వచ్చే నెల 8వ తేదీన నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు భర్తీ చేస్తామన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఐటీడీఏ కార్యాలయంలోని పీఎంఆర్‌సీలో వచ్చే నెల 4వ తేదీ లోపు అందజేయాలని తెలిపారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన వారిపై చర్యలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా వ్యాప్తంగా పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ వన్ పట్టణ సీఐ బి.సునీల్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని రామ్‌లీలా మైదానం, డైట్ కళాశాల మైదానం ప్రదేశాలలో ఈనెల 25న మద్యం తాగిన ఇద్దరిపై పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దీనిని విచారించిన ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామస్వామి ఇద్దరు నిందితులకు రూ.600 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా పెట్రోలింగ్ వ్యవస్థను అమలు పరుస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100కి సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వైద్యారోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కార్యాలయ ఆవరణలోని చెట్ల పొదల్లో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో స్థానికులు గమనించి, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన అగ్నిమాపక శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. చెట్ల పొదల మధ్యలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. అగ్నిమాపక సిబ్బంది సరైన సమయంలో రావడం, మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

ఏసీ పనిచేయక తీవ్ర ఇబ్బందులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్ నుంచి ఆసిఫాబాద్‌కు ఉదయం 11 గంటలకు వచ్చిన లహరి బస్‌లో ఏసి పనిచేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లహరికి అద్దాలు కూడా తీసే పరిస్థితి లేకపోవడం, ఏసీ పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. అధికారులు బస్సులు బయలుదేరే సమయానికి ముందుగా బస్సులను తనిఖీ చేసి అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా అని చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. అయితే ఇదే విషయంపై డిపో మేనేజర్ రాజశేఖర్‌ను వివరణ కోరగా ఏసీ పనిచేయడంలో కొంత ఇబ్బంది తలెత్తిందని దానిని సరి చేసినట్లు తెలిపారు.

న్యాక్ ద్వారా సర్టిఫికెట్ కోర్స్ శిక్షణకు దరఖాస్తులు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా అందించే సర్టిఫికెట్ కోర్స్‌ల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి ద్యావంత్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి నైపుణ్యం అనుభవం కలిగిన వారికీ నామ మాత్రం ఫీజుతో సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్ నైపుణ్యం కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9866565156 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.